# శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం

## అడ్మిన్  ఆఫీసు , ములుగు (గ్రామం & మండలం), సిద్దిపేట్ జిల్లా – తెలంగాణ

# తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి వాతావరణ ఆధారిత ఉద్యాన సలహాలు

## 16-04-2026 నుండి 22-04-2026

**గత రెండు రోజుల వాతావరణం**

రాష్ట్రంలో గత రెండు రోజులుగా వాతావరణం పొడిగా కొనసాగింది. గరిష్ట ఉష్ణోగ్రతలు: 36 నుండి 38 డిగ్రీల సెల్సియస్, కనిష్ట ఉష్ణోగ్రతలు: 24 నుండి 26 డిగ్రీల సెల్సియస్ గాను నమోదయ్యాయి.

**వచ్చే ఐదు రోజుల వాతావరణ సూచన**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం పగటి ఉష్ణోగ్రతలు 37 నుండి 39 డిగ్రీల సెల్సియస్ మధ్య రాత్రి ఉష్ణోగ్రతలు 26 నుండి 28 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**వాతావరణ ఆధారిత కూరగాయల సలహాలు**

**వాతావరణ జాగ్రత్తలు**

- ఏప్రిల్ నెలలో సాధారణంగా వచ్చే ఈదురు గాలులు, ఉరుములు, గాలివానలను గమనించి పంటలను రక్షించాలి.

**నీటి నిర్వహణ**

- ఉదయం లేదా సాయంత్రం సమయంలో అవసరానికి అనుగుణంగా నీరు పేటా .
- నీటి వినియోగాన్ని తగ్గించేందుకు డ్రిప్ ఇరిగేషన్‌ను ప్రాధాన్యంగా ఉపయోగించాలి.

**నేల ఆరోగ్యం మరియు మల్చింగ్**

- నేలలో ఉండే వ్యాధి కారకాలను తగ్గించేందుకు లోతుగా దున్నాలి.
- నీరు నిల్వ కాకుండా సరైన డ్రైనేజీ ఏర్పాటు చేయాలి.
- పొడి ఆకులు, గడ్డి లేదా ప్లాస్టిక్ మల్చింగ్ ఉపయోగించి నేల తేమను కాపాడాలి మరియు కలుపు మొక్కలను నియంత్రించాలి.

**పంట స్థాపన మరియు అంతర వ్యవసాయ చర్యలు**

- కలుపు తొలగింపు, గోతులు చేయడం, మట్టిని మొక్కల వద్ద ఎత్తడం వంటి పనులు చేయాలి.
- ప్రతి ఐదు వరుసల తర్వాత మొక్కజొన్నను సరిహద్దు పంటగా పెంచి వేడి గాలులు మరియు పురుగుల నుంచి రక్షణ పొందాలి.
- బీరకాయ, దొండకాయ, బీన్స్ వంటి పంటలకు మద్దతు (స్టేకింగ్/ట్రెల్లిస్) ఇవ్వాలి.

**వేసవి సీజన్‌కు అనుకూల పంటలు**

- సొరకాయ, బీరకాయ, దోసకాయ, బెండకాయ, కాకరకాయ, తోటకూర వంటి వేడి తట్టుకునే పంటలను సాగు చేయాలి.

**వేడి ఒత్తిడి నిర్వహణ**

- నర్సరీలు మరియు చిన్న మొక్కలను 50% షేడ్‌నెట్‌తో కప్పి రక్షించాలి.

**కోత మరియు భద్రత**

- పంటలను ఉదయం వేళల్లో కోయడం వల్ల నాణ్యత నిల్వ ఉంటుంది.
- పంట కోతకు ముందు రసాయనాల వినియోగాన్ని నివారించాలి.

**పురుగు మరియు వ్యాధి నిర్వహణ**

- ఎకరాకు 20 పసుపు + 20 నీలం జిగురు అట్టలు ఏర్పాటు చేసి తెల్లదోమ, తామర పురుగును నియంత్రించాలి.

**టమోటా, వంకాయ, మిర్చిలో పెనుబంక, తెల్లదోమ నియంత్రణకు:**

- ఇమిడాక్లోప్రిడ్ @ 0.3 మి.లీ/లీ లేదా ఫిప్రోనిల్ @ 2 మి.లీ/లీ

**నల్ల తామర పురుగులు నియంత్రణకు**

- స్పినెటోరామ్ @ 1.0 మి.లీ/లీ లేదా బోవేరియా బాసియానా @ 5 గ్రా/లీ

**చీడపీడలు, లీఫ్ మైనర్ నియంత్రణకు**

- ఫ్లుబెండియమైడ్ + థియాక్లోప్రిడ్ @ 0.5 మి.లీ/లీ లేదా స్పినోసాడ్ @ 0.3 మి.లీ/లీ
- అధిక ఉష్ణోగ్రతలలో వేప నూనే లేదా సేంద్రీయ మందులు ఉపయోగించడం మంచిది.
- తెల్ల దోమ , పండు ఈగ నియంత్రణకు స్టిక్కీ ట్రాప్స్, ఫెరోమోన్ ట్రాప్స్ ఏర్పాటు చేయాలి.

**బెండకాయ, దోసకాయ, గుమ్మడి వర్గాలలో మోసాయిక్ వ్యాధి నివారణకు**

- ఇమిడాక్లోప్రిడ్ 17.8 SL @ 0.3 మి.లీ/లీ లేదా అసెటామిప్రిడ్ 20 SP @ 0.3 గ్రా/లీ లేదా డైమిథోయేట్ 30 EC @ 1 మి.లీ/లీ.

**బీన్స్ పంటలో రస్ట్ వ్యాధి నివారణకు**

- హెక్సాకోనాజోల్ 5 EC @ 1 మి.లీ/లీ లేదా టెబుకోనాజోల్ 25 EC @ 1 మి.లీ/లీ
- **మిరప** - పూర్తిగా పండిన పచ్చ లేదా ఎర్ర మిరపకాయలను 7–10 రోజుల వ్యవధిలో కోయాలి; తడి సమయంలో కోయకూడదు, ఉదయం లేదా సాయంత్రం కోయాలి. మిరపకాయలను పలుచగా పరచి 7–10 రోజులు ఎండలో ఆరబెట్టాలి. తరచూ తిప్పాలి మరియు నేల పై నేరుగా వేయకూడదు. పూర్తిగా ఆరిన తర్వాత 8-10% తేమగోనే సంచుల్లో చల్లని, పొడి ప్రదేశంలో నిల్వ చేయాలి.
- **బంగాళదుంప** - మార్కెట్‌కు పంపే ముందు గడ్డలను గ్రేడింగ్ (రకాలుగా విభజించడం) చేయండి. పాడైపోయిన లేదా దెబ్బతిన్న గడ్డలను ఏరివేసి చల్లని ప్రదేశంలో భద్రపరచండి.

**పండ్లు**

- **మామిడి** – పండు అభివృద్ధి చెందుతున్న సమయంలో, చెట్టు కాండం నుండి 1 మీటరు దూరంలో బిందు సేద్యం ద్వారా 4 గంటల పాటు నీటిని అందించాలి. 15 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న ప్రతి చెట్టుకు 4 డ్రిప్పర్లతో డబుల్ లాటరీల్స్ ఏర్పాటుచేయాలి. పక్షి కన్నుతెగులు (ఆంత్రాక్నోస్) మచ్చల వ్యాప్తిని నివారణకు కార్బెండజిమ్ + మాంకోజెబ్ మిశ్రమం లీటరుకు 2 గ్రాముల చొప్పున లేదా డైఫెనోకోనజోల్‌ను లీటరుకు 0.5 మిల్లీ లీటర్ల చొప్పున పిచికారీ చేయండి. తామర పురుగులను సమర్థవంతంగా నియంత్రించడానికి ఎకరానికి 10 చొప్పున నీలి రంగు జిగురు అట్టలను ఏర్పాటు చేయాలి. పండు ఈగ తెగులు మరియు అకాలవర్షాల వల్లకలిగే నష్టం నుండి కాపాడటానికి, కాయలను,పండ్ల రక్షణ(Fruit bags) సంచులతో కప్పాలి. ఈ సంచులను కాయకాడ చివర నుండి 2-3 సెంటీ మీటర్ల ఎత్తులో కట్టాలి. పండు ఈగలను సమర్థవంతంగా నియంత్రించడానికి ఎకరానికి 4-5 చొప్పున మిథైల్యూజినాల్ ఎర్రల ఏర్పాటు చేయాలి.

- **నిమ్మమరియు బత్తాయి** – నిమ్మ మరియు బత్తాయి తోటలలో కాయ రాలకుండా నివారించడానికి మరియు కాయ చక్కగా పెరగడానికి నేలలో తగినంత తేమను కాపాడుకోవాలి. కాయ పెరుగుదలను మెరుగుపరచడానికి పొటాషియం నైట్రేట్ 10 g/l నీటిలో కలిపి పిచికారీ చేయాలి. బత్తాయిలో మంగు నివారణకు, సల్ఫర్ (3 g/l) లేదా ఓమైట్ (2 ml/l) లేదా డైకోఫాల్ (5 ml/l) లేదా ఫాసలోన్ (3 ml/l) పిచికారీ చేయాలి.
- **నేరేడు** - ఏప్రిల్ నెలలో పండ్లు ఊరే దశలో లీటరు నీటికి 10 గ్రాముల యూరియా మరియు 5 గ్రాముల సూక్ష్మపోషకాల మిశ్రమం (ఫార్ములా-4) కలిపి పిచికారీ చేయాలి. ఈ మిశ్రమం వాడటం వల్ల పండ్ల నాణ్యత మరియు పరిమాణం గణనీయంగా మెరుగుపడుతుంది.

**ఔషధ మరియు సుగంధ మొక్కలు**

- **అలోవెరా** - ఆకుల నుండి జెల్ పదార్థాన్ని జాగ్రత్తగా తీసుకోవాలి. కోత తర్వాత 24–72 గంటలు వాడబెట్టి తేమ తగ్గించాలి. ఫెర్మెంటేషన్/పూత రాకుండా పొడి, చల్లని ప్రదేశంలో ఉంచాలి. పై ఆకుల్లో నుండి మంచి నూనె నూనె / గుజ్జు లభిస్తుంది.
- **అశ్వగంధ** - 'పోషిత', 'రక్షిత' (CSIR-CIMAP) వారిచే వెలువడిన అధిక దిగుబడి రకాలు. 'జవహర్-20', 'WSR', 'నాగోరి' కూడా ప్రాచుర్యం. విత్తన మోతా :
- **లెమన్‌గ్రాస్** - ప్రారంభంలో పశువుల ఎరువు 20–25 టన్నులు/హెక్టారు వేయాలి. నత్రజని 50 కిలోలు/హెక్టారు సంవత్సరానికి సగం నాటేటప్పుడు, మిగతా సగం నెల తర్వాత వేసుకోవాలి.
- **జెరానియం** - అవసరానికి అనుగుణంగా నీరు అందించాలి. కలుపు తొలగించడం మరియు అవసరమైన మొక్క సంరక్షణ చర్యలు చేపట్టాలి.
- **పుదీనా** - ఏడాదికి సుమారు 24–30 టన్నుల దిగుబడి లభిస్తుంది, 100–150 కిలోల నూనె/హెక్టారు లభిస్తుంది.

- **తులసి** - మొదటగా పొలం తయారు చేసే సమయంలో పశువుల ఎరువు 15 టన్నులు/హెక్టారు వేసి కలియ దున్నుకోవాలి. నత్రజని, భాస్వరం మరియు పొటాషు (N.P.K.) ఎరువులు 120:60:60 కిలోలు/హెక్టారుకు వేసుకోవాలి.
- **ఆయిల్ పామ్**
  - ➢ పెరిగిన ఆయిల్‌పామ్ తోటల్లో ప్రతి మొక్కకు రోజుకు 160–200 లీటర్ల నీరు ఇవ్వాలి, దీంతో మట్టి తేమ బాగా ఉంటుంది.
  - ➢ ఏప్రిల్ నుండి ఎండ ఎక్కువగా ఉండటంతో వేడి గాలుల నుంచి రక్షణ కోసం మొక్కల పాదుల వద్ద మల్చింగ్ చేయడం లేదా మూడు వరుసల జనుము నాటడం మంచిది.
  - ➢ వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో కొమ్ము పురుగు వ్యాప్తిని అరికట్టడానికి తోటలోని ఎరువుల కుప్పలు, చెత్త దిబ్బలు మరియు చనిపోయిన కాండాలను తొలగించి, హెక్టారుకు ఒక ఫెరోమోన్ ట్రాప్‌ను 10 అడుగుల ఎత్తులో అమర్చడం శ్రేయస్కరం.

**పూలు**

- **గైలార్డియా** - పుష్పించే దశలో ఉంటుంది. పువ్వుల నిల్వ కాలం పెంచడానికి పంటకు రెండు రోజుల ముందు ఆస్కార్బిక్ ఆమ్లాన్ని @ 200 ppm సాయంత్రం పిచికారీ చేయాలి.

- **గులాబీ** - తీవ్రమైన ఎండల వల్ల మొక్క ఎండిపోకుండా ఉండటానికి, ప్రాణాలను కాపాడే నీటిపారుదల ఇవ్వాలి. మొక్కల చుట్టూ పెరిగే అనవసరపు గడ్డి మరియు కలుపు మొక్కలను నేరుగా చేతితో కలుపు తీయడం ప్రధానం.

- **మల్లె** - పుష్పించే దశలో తగినంత నీరు అవసరం. నేల పరిస్థితిని బట్టి వారానికి కనీసం రెండు సార్లు పూర్తిగా నీరు పెట్టాలి.